TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 95 | శనివారం 8 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



సీఎం విజయ్ భార్య

## సంచలన నిర్ణయం

తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ విడాకుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన విజయ్--సంగీత విడాకుల కేసుకు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానం తెరదించింది. విజయ్ భార్య సంగీత తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో కోర్టు కేసును ముగించింది.

వివరాలు 2లో..




ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతాన్ని ఎందుకు

## మూసివేయకూడదు: ఢిల్లీ హైకోర్టు ప్రశ్న..

దేశ రాజధానిలో నిరసనలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్ మంతర్ ప్రాంతాన్ని పూర్తిగా మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. నగరం నడిబొడ్డున జరిగే ఆందోళనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం నగరాన్ని అనవసరంగా బందీగా మార్చే పరిస్థితి ఉండకూడదని జస్టిస్ అమిత్ మహాజన్ వ్యాఖ్యానించారు.



జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్,

## విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

అలహాబాద్ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో తాజాగా ఊరట లభించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై కేసు నమోదు చేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. న్యాయవాది ఘన్‌శ్యామ్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. చౌకబారు పబ్లిసిటీ కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారని పిటిషనర్‌పై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికింది.

2



ఇలా చేసినందుకు మా అమ్మకు

## కోపం వస్తుందేమో: రాహుల్ గాంధీ

నిత్యం రాజకీయాలతో బిజీగా ఉండే రాహుల్ గాంధీ ఇటీవల సోషల్ మీడియా వేదికగా జెన్ జీతో చిట్‌చాట్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తన తల్లి సోనియా గాంధీ పెంపుడు కుక్క నూరీని జనాలకు పరిచయం చేశారు.

ఆందోళన వద్దు..

# నేను మీతోనే ఉన్నా



- ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయం
- పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలి
- ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలి
- రాష్ట్రాల ప్రగతిపైనే దేశాభివృద్ధి
- 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం
- ప్రతి ఎంపీకి అండగా ఉంటాను.
- ప్రతీ ఎంపీ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి
- ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలి
- ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు 2లో..

ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియా డారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు.



చేనేత కార్మికుల సంక్షేమమే

## ప్రభుత్వ లక్ష్యం



2

చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.



2

## జోగిపేట ఏరియా ఆస్పత్రిలో నకిలీ డాక్టర్.. మంత్రి దామోదర సీరియస్

ఇంటి ముంగిటకే పౌర

## సేవలు: మంత్రి శ్రీధర్ బాబు

2



నగరంలోని బేగంపేటలో +గాఎషిశీఅఅవష్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. పాలనలో ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంపై నిర్వహించిన ఈ సదస్సులో మహారాష్ట్ర సలహాలు, అభిప్రాయాలను పంచుకున్నారు.

ప్రతిపక్షాల తప్పుడు

## ప్రచారాన్ని తిప్పికొట్టండి

సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టలేరని బీఆర్ఎస్ నేతలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వరుస ఓటములపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నేతలకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



2

# సీఎం విజయ్ భార్య సంచలన నిర్ణయం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ విడాకుల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన విజయ్--సంగీత విడాకుల కేసుకు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానం తెరదించింది. విజయ్ భార్య సంగీత తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో కోర్టు కేసును ముగించింది. కొన్ని నెలలుగా ఈ కేసు పలుమార్లు విచారణకు వచ్చినప్పటికీ వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా జరిగిన విచారణలో సంగీత తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు కోర్టుకు తెలియజేశారు. దీంతో చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానం విడాకుల కేసును అధికారికంగా ముగించింది. విజయ్ తరఫు న్యాయవాదులు గత విచారణల్లో తమిళనాడు శాసనసభ సమావేశాలు, ముఖ్యమంత్రి హోదాకు సంబంధించిన అధికారిక బాధ్యతలు, భద్రతా కారణాల వల్ల వ్యక్తిగత హాజరు కావడానికి ఇబ్బందులు ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు సంగీత తరఫు న్యాయవాది కూడా విచారణను వేగవంతం చేయాలని కోరారు. అయితే తాజా పరిణామంతో కేసు పూర్తిగా ముగిసింది.

# ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతాన్ని ఎందుకు మూసివేయకూడదు: ఢిల్లీ హైకోర్టు ప్రశ్న..

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

దేశ రాజధానిలో నిరసనలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్ మంతర్ ప్రాంతాన్ని పూర్తిగా మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. నగరం నడిబొడ్డున జరిగే ఆందోళనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం నగరాన్ని అనవసరంగా బందీగా మార్చే పరిస్థితి ఉండకూడదని జస్టిస్ అమిత్ మహాజన్ వ్యాఖ్యానించారు. జంతర్ మంతర్‌ను నిరసనల కోసం కొనసాగించాలా, వద్దా? అనేది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ, తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇలాంటి కార్యక్రమాలు జరగకూడదని ఆయన స్పష్టం చేశారు. కిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అమిత్ మహాజన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనకు అనుమతి కోరుతూ జులైలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. ఢిల్లీ పోలీసులు ఇప్పటివరకు అనుమతి ఇవ్వడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదని కోర్టుకు పిటిషనర్ తరఫు న్యాయవాది సంజయ్ ఘోష్ తెలిపారు. నిరసనకు గరిష్ఠంగా 75 మంది మాత్రమే హాజరవుతారని, అయినప్పటికీ పోలీసులు దరఖాస్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆయన వాదించారు. ఈ సందర్భంగా జంతర్‌మంతర్‌ను ఎందుకు మూసివేయకూడదని జస్టిస్ మహాజన్ ప్రశ్నించారు. నగరంలో ఇలాంటి నిరసనలు జరగకూడదనేది తన అభిప్రాయమన్నారు. అది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ.. నగర ప్రజలందరినీ ఎందుకు ఇబ్బందులకు గురిచేయాలని న్యాయమూర్తి ప్రశ్నించారు. జంతర్ మంతర్‌ను నిరసనల కోసం ప్రత్యేక ప్రదేశంగా కొనసాగించాలా, లేదా? అనే అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తోందని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మహాజన్ స్పందిస్తూ తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం అక్కడ నిరసనలు జరగకూడదని మరోసారి స్పష్టం చేశారు. అయితే, ఢిల్లీలో శాంతియుత, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం ఉండదా? అని సంజయ్ ఘోష్ ప్రశ్నించారు. అది పోలీసులు నిర్ణయించాల్సిన విషయమని, నగరంలో నిరసనలకు అవకాశం కల్పించడం సాధ్యం కాకపోతే వారు తగిన నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ మహాజన్ సమాధానమిచ్చారు. అయితే ఢిల్లీలో ప్రజాస్వామ్య నిరసనలకు అవకాశం లేదని ప్రభుత్వం బహిరంగంగా చెప్పాలని, తాము దానిని అంగీకరిస్తామని ఘోష్ అన్నారు. తాను ప్రజాస్వామ్య నిరసనలకు వ్యతిరేకం కాదని, వాటి వల్ల సాధారణ ప్రజా జీవనం స్తంభించకూడదనే అంశాన్నే ప్రస్తావిస్తున్నానని జస్టిస్ మహాజన్ చెప్పారు. షాహీన్‌బాగ్ కేసులో సుప్రీంకోర్టు శాంతియుత నిరసన హక్కును గుర్తించిందని సంజయ్ ఘోష్ గుర్తు చేయగా.. 'అవును.. కానీ నగరాన్ని బందీగా మార్చకూడదు కదా' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అనంతరం ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన నిరసన అనుమతి దరఖాస్తుపై ఆగస్టు 8లోగా నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

# జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్, విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అలహాబాద్ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో తాజాగా ఊరట లభించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై కేసు నమోదు చేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. న్యాయవాది ఘన్‌శ్యామ్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. చౌకబారు పబ్లిసిటీ కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారని పిటిషనర్‌పై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికింది. ఇదే అంశంపై గతంలోనూ వచ్చిన పిటిషన్‌నూ కొట్టివేశామని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. గతేడాది ఢిల్లీలోని మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం వేళ నోట్ల కట్టలు కనిపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో లోక్‌సభలో అభిశంసన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ లోపే ఏప్రిల్ 9న జడ్జి పదవికి వర్మ రాజీనామా చేశారు. అయితే, యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేసినా నేరపూరిత బాధ్యత తొలగిపోదని ఉపాధ్యాయ్ వాదించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. లాయర్ అయి ఉండి చౌకబారు ప్రచారం కోసం పిటిషన్లు వేస్తున్నారని ఆక్షేపించింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# ఇలా చేసినందుకు మా అమ్మకు కోపం వస్తుందేమో: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

నిత్యం రాజకీయాలతో బిజీగా ఉండే రాహుల్ గాంధీ ఇటీవల సోషల్ మీడియా వేదికగా జెన్ జీతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి సోనియా గాంధీ పెంపుడు కుక్క నూరీని జనాలకు పరిచయం చేశారు. పెంపుడు జంతువులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆస్క్ మీ ఎనీథింగ్ పోల్ సందర్భంగా జెన్ జీ యువతతో రాహుల్ ముచ్చటించారు. 'జెన్ జీ, విద్యార్థులు నన్ను ఏమైనా అడగండి.. నాకు వీలైనంత వరకూ సమాధానాలు ఇస్తా' అని రాహుల్ అన్నారు. పెంపుడు కుక్కతో పాటు రాహుల్ కనిపించడంతో సంభాషణ సహజంగానే వాటిపై మళ్లింది. ఓ నెటిజన్ మాట్లాడుతూ డాగ్ పేరెంట్‌గా మీకు బాగా నచ్చిన విషయం ఏమిటని ప్రశ్నించారు. దీనికి రాహుల్ స్పందిస్తూ తనని తాను డాగ్ పేరెంట్‌గా భావించనని స్పష్టం చేశారు. తనతో పాటు ఉన్న కుక్క పేరు నూరీ అని, అది తన తల్లి సోనియా గాంధీ పెంపుడు శునకమని రాహుల్ చెప్పారు. 'నేను డాగ్ పేరెంట్‌ని కాను. ఎందుకంటే.. మనతో పాటు కలిసి ఈ భూమ్మీద ఇతర జీవాలు ఉంటున్నాయని నేను విశ్వసిస్తాను. అవి మన సొంతం కాదు. వాటితో మనం గౌరవంగా, ఆప్యాయంగా ఉండాలని నమ్ముతాను' అని అన్నారు. ఆ తరువాత నూరీ వైపు తిరిగి నీ అభిప్రాయం ఇదేగా అని సరదాగా కామెంట్ చేశారు. నూరీని ఇలా కెమెరా ముందుకు తెచ్చినందుకు తన తల్లికి కోపం రావచ్చని కూడా అన్నారు. అయితే, సమస్యను తరువాత హ్యాండిల్ చేసుకుంటాననంటూ చమత్కరించారు. జాక్ రసెల్ టెరియర్ జాతికి చెందిన నూరీని రాహుల్ గాంధీ 2023లో ఉత్తర గోవా నుంచి తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో అనేక మంది పెంపుడు జంతువులను పెంచుకుంటున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా, పెంపుడు జంతువులను తమ కన్నబిడ్డల్లా జాగ్రత్తగా చూసుకుంటున్నారు. తాము పెట్ పేరెంట్స్ అంటూ కనిపించిన వారికల్లా మురిసిపోతూ చెప్పుకుంటున్నారు.

# ఆందోళన వద్దు.. నేను మీతోనే ఉన్నా

## ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయం

## పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాల

## ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలి

## రాష్ట్రాల ప్రగతిపైనే దేశాభివృద్ధి

## 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం ప్రతి ఎంపీకి అండగా ఉంటాను.

## ప్రతీ ఎంపీ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి

## ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలి

## ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియా డారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు.





దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలతో ఎంపీలు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశానికి శివసేన నుంచి ఏడుగురు, ఎన్‌సీపీఐ తరఫున 20 మంది, ఎన్‌సీపీ(అజిత్ పవార్ వర్గం) నుంచి ఇద్దరు సహా మొత్తం సుమారు 45 మంది ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల టీఎంసీని వీడి ఎన్‌డీఏలో చేరిన ఎంపీలు, అలాగే ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మాజీ శివసేన ఎంపీలకు ప్రధాని ప్రత్యేక భరోసానిచ్చారు. 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం. ఈ కూటమిలోని ప్రతి పార్టీకి చెందిన ఎంపీకి సమానమైన గౌరవం ఉంటుంది. నేను ఒక పార్టీకి మాత్రమే కాదు.. ప్రతి ఎంపీకి అండగా ఉంటాను. ఇందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదు' అని మోదీ చెప్పుకొచ్చారు. భేటీ అనంతరం ఒక్కో ఎంపీతో విడివిడిగా మాట్లాడిన మోదీ.. వారి వారి నియోజకవర్గాల పరిస్థితులు, అక్కడి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అంతకుముందు రోజు కూడా తన నివాసంలో బీజేపీకి చెందిన 37 మంది ఎంపీలతో విందు నిర్వహించారు మోదీ. పాలన, పార్లమెంటు వ్యవహారాలు, ప్రజా సేవలపై వారితో అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే ఢిల్లీలోని రాజకీయ ప్రచారాల ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని, ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలని ఎంపీలకు మోదీ సూచించినట్టు తెలుస్తోంది.

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ××ు ద్వారా యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఇంటి ముంగిటకే పౌర సేవలు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

నగరంలోని బేగంపేటలో +ూఎశీఅవష్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. పాలనలో ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంపై నిర్వహించిన ఈ సదస్సులో మహారాష్ట్ర సీఎంవో చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్, మిత్రా సీఈవో ప్రవీణ్ పరదేశి, సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఎండీ జీవీఎల్ సత్యకుమార్, నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా సీఈవో డా.దేవేష్ త్యాగి, అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అడిషనల్ సెక్రటరీ సౌరభ్ కె.తివారీ వంటి ప్రముఖ అధికారులు పాల్గొని తమ ఆమోదయోగ్యమైన సలహాలు, అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలోనే డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్‌తో పాటు మోసాలకు తావులేని బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల సేవలను అందుబాటులోకి తెస్తున్నాం. టీ-ఫైబర్ ద్వారా దాదాపు 80 లక్షలకు పైగా గ్రామీణ కుటుంబాలకు డిజిటల్ కనెక్టివిటీ అందించడమే లక్ష్యం. అలాగే, వృద్ధులు, దివ్యాంగులకు పౌర సేవలను నేరుగా ఇంటి ముంగిటకే త్వరలో అందిస్తాం. 'డిజిటల్ ఆఫీస్' ప్రాజెక్ట్ ద్వారా పేపర్ లెస్ గవర్నెన్స్‌ను వేగవంతం చేస్తాం. 20కి పైగా ప్రభుత్వ శాఖలను ఒకే తాటిపైకి తెచ్చేలా రియల్ టైమ్ గవర్నమెంట్ డ్యాష్ బోర్డును సైతం రూపొందిస్తున్నాం' అని అన్నారు.

# జోగిపేట ఏరియా ఆస్పత్రిలో నకిలీ డాక్టర్.. మంత్రి దామోదర సీరియస్

సంగారెడ్డి,

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాఖాలో ఫేక్ డాక్టర్ బాగోతం వెలుగుచూసింది. జోగిపేట ఏరియా ఆస్పత్రిలో నకిలీ డాక్టర్ వ్యవహారం బయటపడింది. ప్రభుత్వ డాక్టర్ రమేశ్ తన స్థానంలో ప్రైవేట్ వైద్యుడితో ఉద్యోగం చేయిస్తున్నారు. డిప్యూటీ సివిల్ సర్జన్ జనరల్ మెడిసిన్ డాక్టర్ రమేశ్ స్థానంలో ప్రైవేటు డెంటల్ వైద్యుడు రవి డాక్టర్‌గా చెలామణి అవుతున్నారు. వైద్యారోగ్య శాఖ విచారణలో ఈ విషయం బయడపింది. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్ అయ్యారు. డ్యూటీకి డుమ్మా కొడుతూ తన స్థానంలో వేరొకరితో డ్యూటీ చేయిస్తున్న రమేశ్‌ను సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.




# బోడుప్పల్ సర్కిల్, పోచారం డివిజన్ అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ భేటీ

బోడుప్పల్ సర్కిల్ మరియు పోచారం డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ శుక్రవారం జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ఈఈ రమేష్ బాబులను కలిసి చర్చించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న



సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రాధాన్యతనిచ్చి త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బి. కళ్యాణ్, కర్రె రాజేష్, తుంగతుర్తి రవి, నాగారం కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనింగ్ సమస్యలపై మైనింగ్ శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారి తో కలిసి రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు సమీక్ష నిర్వహించారు..



రోడ్డు పనులు చేపడుతున్న చిన్న కాంట్రాక్టర్లపై అనవసరంగా భారీ పెనాల్టీలు విధించడం సరికాదని స్పష్టం చేసిన మంత్రి,అక్రమ మైనింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటూనే అమాయక కాంట్రాక్టర్లను వేధించవద్దని అధికారులను ఆదేశించారు..కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకోవాలని మైనింగ్ శాఖ మంత్రి





దృష్టికి తీసుకెళ్లిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, రూ.5 కోట్ల విలువైన పనికి రూ.54 కోట్ల పెనాల్టీ విధించడం అన్యాయమని పేర్కొన్నారు..ప్రజలకు నాణ్యమైన రహదారులు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ మోడల్‌లో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రారంభమైన ఈ పనులను 2028 ఆగస్టు నాటికి పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు..హ్యామ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక,మట్టి,మెటల్ వంటి మైనింగ్ అనుమతుల విషయంలో కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు..మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించిన మైనింగ్ శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారు,సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..

## అంగరంగ వైభవంగా కోటగండి మైసమ్మ బోనాలు


వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని శ్రీ కోటగండి కోటమైసమ్మ అమ్మవారి బోనాల





సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారికి బంగారు బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించాము. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ కోటగండి మైసమ్మ అమ్మవారిని ప్రార్థించాము.








నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామ చెరువులో నీటిని అక్రమంగా మీటర్లతో చెరువు చుట్టూ ఉన్న రైతులు మోటర్లతో వాడుతున్నారనీ మరియు ప్రభుత్వ ఆదేశాలైన మెట్ట సాగు చేయాలని వరి పైర్లు వేయవద్దని సూచించిననూ చెరువు కింద రైతులు వరి సాగు చేయుచూ చెరువు తూములను లేపి నీటి వాడకం చేయుచున్నందున నీటి సామర్థ్యం తగ్గుతూ గ్రామంలో గల బావులలో బోర్లలో గల నీరు లభించక రాబోయే వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గ్రామ ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు పడే అవకాశం ఉండటమే గాక పైరు వేసిన రైతుల పంట ఎండి కొందరు త్రాగు నీరు లేక ప్రజలు రోడ్డు ఎక్కే అవకాశం ఉన్నదని అందుకు ప్రభుత్వ



అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం వస్తుందని కావున పై విషయాల పట్టల వెంటనే విచారణ చేసి చెరువు యందు గల నీటి నిల్వను కాపాడాలని నేరేడు చర్ల మండల తహాశీల్దార్ గారికి మండల విద్యుత్ అధికారి గారికి యన్ ఎస్ పి. ఏఏఇ నేరేడుచర్ల గార్లకు గ్రామ ప్రజల తరుపున ఇంజమూరి వెంకటయ్య యామగాని రాంబాబు ( వెంకన్న ) యడవెల్లి వెంకటకృష్ణ విజ్ఞాన పత్రంలో పేర్కొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# సముద్ర మథనం భారత భవిష్యత్తుకు అమృతమా?



ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివనరులే దేశాల అభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా మారాయి. చమురు, సహజవాయువు, అరుదైన ఖనిజాలు, సముద్ర గర్భంలోని విలువైన వనరులు ఇప్పుడు ప్రపంచ దేశాల మధ్య పోటీకి కేంద్రబిందువుగా నిలుస్తున్నాయి. ఒకప్పుడు 'సముద్ర మథనం' అనే పదం పురాణాల్లో మాత్రమే వినిపించేది. నేడు అదే పదం ఆధునిక ఆర్థిక వ్యవస్థలో కొత్త అర్థాన్ని సంతరించుకుంది. సముద్ర గర్భంలోని సంపదను వెలికితీసి దేశ ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవడమే నేటి 'సముద్ర మంథనం'. ఈ నేపథ్యంలో సముద్రంలో చమురు, సహజవాయువు అన్వేషణ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 84 వేల కోట్ల విలువైన 'డీప్‌వాటర్ ఎనర్జీ మిషన్'కు ఆమోదం తెలపడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిర్ణయం భారత ఇంధన భద్రతకు మాత్రమే కాకుండా, భవిష్యత్ ఆర్థిక స్వావలంబనకు కూడా కీలక అడుగుగా చెప్పవచ్చు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఇంధన వినియోగ దేశం. కానీ వినియోగించే ముడి చమురులో దాదాపు 85 శాతం విదేశాలనుంచే దిగుమతి చేసుకుంటోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగినా, యుద్ధాలు జరిగినా, సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నా భారత ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం పడుతోంది. విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోంది. దిగుమతులపై అధిక ఆధారపడటం దేశ ఆర్థిక స్థిరత్వానికి సవాలుగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో దేశ సముద్ర జలాల్లోనే చమురు, సహజవాయువు నిల్వలను గుర్తించి ఉత్పత్తిని పెంచగలిగితే దిగుమతులపై ఆధారపడే పరిస్థితి క్రమంగా తగ్గుతుంది. దీనివల్ల విదేశీ మారక నిల్వలు ఆదా కావడంతోపాటు దేశఇంధన భద్రత మరింత బలపడుతుంది. భారతదేశానికి దాదాపు 7,500 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతం ఉంది. అరేబియా సముద్రం, బంగాళాఖాతం, హిందూ మహాసముద్ర పరిధిలో అపారమైన సహజ వనరులు ఉన్నాయని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఇప్పటికే ముంబై హై వంటి ప్రాంతాల్లో చమురు ఉత్పత్తి జరుగుతోంది. అయితే సముద్ర గర్భంలోని మరింత లోతైన ప్రాంతాల్లో ఉన్న నిల్వలను వెలికితీయడానికి అత్యాధునిక సాంకేతికత, భారీ పెట్టుబడులు అవసరం. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించే విధానాలను రూపొందిస్తోంది. ఈ కార్యక్రమం విజయవంతమైతే అనేక ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలు కలుగుతాయి. మొదటిగా దేశఇంధన ఉత్పత్తి పెరుగుతుంది. రెండవది, వేలాది మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. సముద్ర అన్వేషణ, డ్రిల్లింగ్, ఇంజినీరింగ్, నౌకాయానం, లాజిస్టిక్స్, పరిశోధన వంటి అనుబంధ రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. మూడవది, దేశీయ పరిశ్రమలకు స్థిరమైన ఇంధన సరఫరా లభించడంవల్ల తయారీ రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఇక వ్యూహాత్మకంగా కూడా ఈ నిర్ణయం ఎంతో ప్రాధాన్యమైంది. ప్రపంచంలో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలు చమురు సరఫరా గొలుసులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఉత్పత్తిని పెంచుకోవడం జాతీయ భద్రత కోణంలో కూడా అత్యంత అవసరం. శక్తి స్వావలంబన సాధించిన దేశాలే దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడగలవని గత కొన్ని సంవత్సరాల అనుభవం స్పష్టం చేసింది. అయితే ఈ సముద్ర మథనం అంత సులభమైన ప్రక్రియ కాదు. లోతైన సముద్రంలో డ్రిల్లింగ్ చేయడం అత్యంత ఖరీదైన పని. సాంకేతికంగా క్లిష్టమైనది కూడా. ఒక బావిని తవ్వడానికి వేల కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం కావచ్చు. అంతేకాకుండా ప్రతి అన్వేషణ విజయవంతమవుతుందనే హామీ ఉండదు. అందువల్ల ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు, విదేశీ సాంకేతిక భాగస్వాముల మధ్య సమన్వయం ఎంతో కీలకం. పర్యావరణ పరిరక్షణ కూడా ఇదే స్థాయిలో ప్రాధాన్యం పొందాలి. సముద్రంలో చమురు లీకేజీలు, రసాయన కాలుష్యం, సముద్ర జీవవైవిధ్యానికి నష్టం వంటి ప్రమాదాలను ఏమాత్రం విస్మరించరాదు. ప్రపంచంలో గతంలో జరిగిన కొన్ని చమురు ప్రమాదాలు సముద్ర పర్యావరణంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించాయి. కాబట్టి ఆధునిక భద్రతా ప్రమాణాలు, కఠినమైన పర్యావరణ నియంత్రణలు, నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి. అదే విధంగా తీరప్రాంతాల్లో నివసించే మత్స్యకారుల జీవనోపాధిని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. సముద్ర అన్వేషణ పేరుతో వారి చేపల వేటకు ఆటంకం కలగకుండా చూడాలి. అవసరమైతే తగిన పరిహారం, ప్రత్యామ్నాయ ఉపాధి, సామాజిక భద్రత కల్పించాలి. అభివృద్ధి ప్రజల జీవితాలను మెరుగుపరచేదిగా ఉండాలి గానీ, వారి జీవనోపాధిని దెబ్బతీసేదిగా మారకూడదు. ఇంధన రంగంలో ప్రపంచం క్రమంగా పునరుత్పాదక శక్తి వనరుల వైపు అడుగులు వేస్తున్నప్పటికీ, చమురు, సహజవాయువు ప్రాధాన్యం ఇంకా దశాబ్దాలపాటు కొనసాగుతుందని అంచనాలు సూచిస్తున్నాయి. అందువల్ల ఒకవైపు సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ శక్తి వనరులను అభివృద్ధి చేస్తూనే, మరోవైపు దేశీయ చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచడం సమతుల్య ఇంధన విధానంగా భావించవచ్చు. పురాణాల్లో సముద్ర మథనం ద్వారా అమృతం లభించినట్లు చెబుతారు. నేటి శాస్త్రీయ యుగంలో సముద్ర మథనం ద్వారా లభించేది అమృతం కాదు; ఇంధన భద్రత, ఆర్థిక స్వావలంబన, సాంకేతిక పురోగతి, ఉపాధి అవకాశాలు, వ్యూహాత్మక బలం. అయితే ఈ అమృతం లభించాలంటే దూరదృష్టితో కూడిన విధానాలు, పారదర్శక పరిపాలన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ- ఈ నాలుగు స్తంభాలు తప్పనిసరిగా బలంగా ఉండాలి.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %‌% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %‌% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఎఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# సూర్యాపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి గా అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె. లత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 ( అన్వేషనేత్రం):**



సూర్యాపేట జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ( డి ఎస్ సి డి ఓ ) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న శ్రీమతి కె. లత సూర్యాపేట జిల్లా (డి ఎస్ సి డి ఓ) గా మరియు ఈ డి ఎస్సీ కార్పొరేషన్ అధికారి గా అదనపు బాధ్యతలను స్వీకరిస్తు జిల్లా కలెక్టర్ ని మరియు అదనపు జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది



?గతంలో కూడా ఆమె సూర్యాపేట జిల్లా (డి ఎస్ సి డి ఓ ) గా పూర్తిస్థాయి బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి మంచి గుర్తింపు పొందారు. ఇప్పుడు మరొకసారి ఆమె ఈ బాధ్యతలను చేపడుతుండటం పట్ల పలువురు అధికారులు, సిబ్బంది మరియు ప్రజాసంఘాల నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు సాదర స్వాగతం పలికారు. ?ఈ సందర్భంగా పలువురు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి కె. లత గారు రాబోయే రోజుల్లో కూడా జిల్లా అభివృద్ధికి మరియు సంక్షేమ పథకాల అమలుకు నిష్టతో పనిచేస్తారని ఆశిస్తూ, ఆమె భవిష్యత్ కార్యాచరణకు అందరూ అభినందనలు తెలియజేశారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి

**ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవ వేడుకలు**

**జిల్లా అధ్యక్షులు గండూరి రమేష్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 07 ( అన్వేషనేత్రం ):**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గండూరి రమేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చేనేత కార్మిక దినోత్సవ సందర్భంగా శుక్రవారం చేనేత కార్మిక భవన్లో సంఘ నాయకులతో కలిసి జండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికులను ఒక నేత కార్మికులు కాకుండా ఒక కళాకారులు గా గుర్తించి వారి శ్రమను ప్రభుత్వం వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. అదేవిధంగా చేనేత కార్మికుల ప్రతి కుటుంబానికి గుర్తింపునిచ్చి వారి తగిన నైపుణ్యాన్ని ప్రభుత్వం కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలోసంఘం ఉపాధ్యక్షులు చిలివేరు నరసింహ, కార్యదర్శి యలగందుల లక్ష్మయ్య, డైరెక్టర్లు పెద్ది శ్రీను, విడం నీరజ, యలగందుల సాయి, ముశం హరి తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గాండ్ల సురేష్

**మణుగూరు మండలానికి దక్కిన రాష్ట్రస్థాయి కీలక పదవి**

మణుగూరు, ఆగస్టు 7 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గంలో మణుగూరు మండలానికి చెందిన సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్‌కు రాష్ట్ర కార్యదర్శిగా కీలక బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉప సర్పంచుల సంఘం-- తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ నియామక సమావేశంలో ఈ నియామకం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ నాయక్, వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్‌లు గాండ్ల సురేష్‌కు రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరైన ఉప సర్పంచుల ప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.




గ్రామపంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచుల పాత్రను మరింత బలోపేతం చేయడం, ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, వారికి సముచిత గౌరవం కల్పించేందుకు కృషి చేయడం వంటి అంశాలపై సంఘం ఆధ్వర్యంలో ముందుకు సాగనున్నట్లు నాయకులు తెలిపారు.

తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ నాయక్, వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్‌లకు గాండ్ల సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఉప సర్పంచుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంఘం నాయకత్వంతో కలిసి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా స్థానిక ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించడం పట్ల మణుగూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గాండ్ల సురేష్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైనందుకు పలువురు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి మరింత బలమైన వేదిక ఏర్పడాలని ఆకాంక్షించారు.మణుగూరు మండలం నుంచి రాష్ట్రస్థాయి సంఘంలో కీలక బాధ్యత దక్కడం పట్ల సమితి సింగారం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ఉప సర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం, గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం గాండ్ల సురేష్ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# కనుల పండువగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం .. 54 ద్రవ్యాలతో మహాభిషేకం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :07 (అన్వేషనేత్రం):**

శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణ మహోత్సవం ఆషాఢ మాసంలో ఆడికృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప, ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం 54 ద్రవ్యాలతో శాస్త్రోక్తకంగా ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ, దాములూరి సతీష్ శర్మ, ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో అన్నదానం దాతలు మడిపెద్ది యాకయ్య, మహాభిషేకం దాతలు చల్ల లక్ష్మీకాంత్ శృతి దంపతులు, ఆలయం చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, ఆలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, శ్రీనివాస్, పెద్దిరెడ్డి భరత్, వాసా కృష్ణ, చెన్నూరి వెంకన్న, తెడ్ల ప్రభాకర్, అర్చకులు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్య సేవా బృందం పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ అభివృద్ధే లక్ష్యం

**వెనుకబడిన వార్డులపై దృష్టి**

**ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి**

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 07 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణ అభివృద్ధే ధ్యేయం గా పనిచేస్తామని వెనుకబడిన వార్డులపై దృష్టి పెట్టి సమన్వయంతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని 25 వ వార్డు కౌన్సిలర్ కోడి శిరీష శివ వార్డులోని ముత్యాలమ్మ గుడి సమీపంలో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధుల ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో సీసీ డ్రైన్ కల్వర్టుల నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈనెల 15 లోపు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. సమగ్ర నివేదిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా దారిద్య రేఖ దిగువన ఉన్న పేదలకు ఒక కోటి 5 లక్షల రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం త్వరలో శ్రీకారం చుడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమ సతీష్, కొణతం రాజేష్ రెడ్డి, పాలగాని మాధవి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, మాజీ కౌన్సిలర్ వల్దాసు దేవేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, పడిదల రవి, యాట వెంకన్న, ఖమ్మంపాటి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షులుగా బూర మల్సూర్ గౌడ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :07 ( అన్వేషనేత్రం ):**




బిజెపి పట్టణ అధ్యక్షులుగా బూర మల్సూర్ గౌడ్ నియమితులయ్యాలరు. ఈమేరకు బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ అభివృద్ధి కోసం నిత్యం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి ఆహర్నిశలు పాటుపడతానని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన మాజీ శాసనసభ్యులు సంకినే వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, బొబ్బ భాగ్యరెడ్డి, కవితా రెడ్డి, రాష్ట్ర నాయకులు టి, మన్మధ రెడ్డి, రంగరాజు రుక్మారావు, తూటిపల్లి రవి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళిత క్రైస్తవులపై దాడులు అరికట్టాలి... ఎస్సీ హోదా ఇవ్వాలని యుడీసీఎఫ్ డిమాండ్



**నల్లగొండ, ఆగష్టు 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని యునైటెడ్ దళిత క్రిస్టియన్స్ ఫెడరేషన్ (యూడీసీఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నల్లగొండ పట్టణంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో యూడీసీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఫెడరేషన్ అధ్యక్షుడిగా డి. ఐ. సామ్సన్, ఉపాధ్యక్షుడిగా జేపీ సాల్మన్ రాజు, ప్రధాన సలహాదారుగా డాక్టర్ ప్రధాన కార్యదర్శిగా పి. డేవిడ్ రాజు, నిర్వహణ కార్యదర్శిగా డి. ఎవినేజర్, సలహాదారుగా పి. జేమ్స్, కోశాధికారిగా ఆదిమల్ల ప్రభుదాసు ఎన్నికయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నలుమూలల నుంచి పాస్టర్లు, సంఘ పెద్దలు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు, పాస్టర్లు, సంఘ పెద్దలు, పలువురు వక్తలు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దేశవ్యాప్తంగా దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టి, వారికి రాజ్యాంగబద్ధమైన హక్కులు, రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చేనేత వైభవాన్ని చాటేలా జాతీయ చేనేత దినోత్సవం

**నల్గొండలో కలెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో చేనేత ర్యాలీ**

**నల్లగొండ,ఆగష్టు 7 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించిన చేనేత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటేందుకు 1905లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందదాయకమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఐటీ టవర్ నుంచి రాఘవేంద్ర కాలనీ వరకు సాగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వదేశీ ఉద్యమ సమయంలో చేనేత వస్త్రాల ప్రాధాన్యతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశారని తెలిపారు. అదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. చేనేత కార్మికులకు బ్యాంకు రుణాలు, పింఛన్లు వంటి సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. చేనేత రంగానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు ఆదర్శనీయమని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు చేనేత వస్త్రాలను వినియోగించి ఈ రంగానికి అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత సంఘాల నాయకులు కర్నాటి వెంకటేశం, గంజి మురళి, రాపోలు దత్త గణేష్, సంఘాల ప్రతినిధులు పద్మశాలి సంఘం అధ్యక్షుడు పి. సత్యనారాయణ, కర్నాటి యాదగిరి, పవర్‌లూమ్స్ జిల్లా యజమానుల సంఘం అధ్యక్షుడు చేరుపల్లి శ్రీనివాస్, చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# హసనుద్దీన్ సాబ్ చేతుల మీదుగా రోసీ ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం

**ప్రజలకు మెరుగైన ఫిజియోథెరపీ సేవలు అందించడమే లక్ష్యం**

**నల్లగొండ, ఆగష్టు 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

పట్టణ ప్రజలకు నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందించాలనే ఉద్దేశంతో డా. బరీరా తన్వీమా (ఫిజియోథెరపిస్ట్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోసీ ఫిజియోథెరపీ క్లినిక్‌ను హసనుద్దీన్ సాబ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లినిక్ ప్రారంభ పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని ఆయన తెలిపారు. క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై డా. బరీరా తన్వీమాకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హాసన్ సాబ్, బషీర్ మౌలానా, అక్బరుద్దీన్ సాబ్, జిల్లా హజ్ కమిటీ కార్యదర్శి అబ్జలుద్దీన్ సాబ్, ఎం.కే. సిద్ధీర్, అమీనుద్దీన్, జిల్లా హజ్ కమిటీ కార్యదర్శి ఎల్.వి. యాదవ్, టౌన్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ టీడీపీ గుండు వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బరీరా తన్వీమా మాట్లాడుతూ, మెడ నొప్పి, వెన్నునొప్పి, భుజం నొప్పి, టెన్నిస్ ఎల్బో, మోకాలి నొప్పి, చీలమండ నొప్పి, బెల్స్ పాల్సీ/ఫేషియల్ పాల్సీతో పాటు కండరాలు, నాడులు, ఎముకలకు సంబంధించిన వివిధ సమస్యలకు ఆధునిక పద్ధతుల్లో సమగ్ర




ఫిజియోథెరపీ చికిత్స అందిస్తామని తెలిపారు. రోగులు త్వరగా కోలుకుని నొప్పిలేని ఆరోగ్యకరమైన జీవితం గడపాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "కదలికే ఔషధం" అనే నినాదంతో ప్రారంభమైన రోసీ ఫిజియోథెరపీ క్లినిక్ ద్వారా ప్రజలకు నిపుణులైన ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవానికి హాజరైన అభిమానులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అన్వేషనేత్రం

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**మిర్యాలగూడ,అన్వేషనేత్రం:**

మిర్యాలగూడ పట్టణ ఎఫ్.సి.ఐ నందు శ్రీ చైతన్య పాఠశాలల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సాంప్రదాయ పండగగా వెలువడే బోనాల పండగను మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చక్కని అలంకరణ వేషధారణతో అలరిస్తూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాల పండుగను ప్రతిబింబించే సాంప్రదాయ వేషధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి బోనాలు,పోతురాజు,తెలంగాణ జానపద



కళారూపాలు,సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు అందరినీ అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు, భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలోకరెస్పాండంట్ పి.శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ కె.ఉమా,ప్రిన్సిపాల్ పి.రవికుమార్,టీచర్స్ వెంకట్ రెడ్డి,కావ్య,అంజలి,ఝాన్సీ ,అరుణ,రిజ్వానా,సాలెహా,నస్రీన్,రాధా ,శ్రీదేవి ,భారతి,సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పనిచేయాలి

**మండల పరిషత్ సమావేశంలో...ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



**మిర్యాలగూడ,అన్వేషనేత్రం :**

నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోని త్రిపురారం మండలంలో నిర్వహించిన "గ్రామపంచాయతీ అభివృద్ధి,సామర్థ్య వృద్ధి" కార్యక్రమాలపై జరిగిన మండల ప్రజా పరిషత్ సమీక్షా సమావేశాల్లో శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు గ్రామాభివృద్ధికి మూలస్తంభాలుగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు,పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ,పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, గ్రామపంచాయతీల పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమీక్షా సమావేశాల్లో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,సంబంధిత మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**మణుగూరు ఆగస్టు 07 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

మణుగూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి మరియు మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, శుక్రవారం మణుగూరు పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ, 1905 ఆగస్టు 7న కలకత్తాలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ కులవృత్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక రోజు అయినా చేనేత దుస్తులు ధరించి, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, గౌరవ అధ్యక్షులు కొరివి బసవయ్య, తుమ్మ లక్ష్మీనారాయణ, కార్యదర్శులు కుర్రి నరసింహారావు, వెన్నం వెంకట్రావు, సిరిపురం కోటేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, దాసరి విశ్వేశం, తాటి సత్యనారాయణ, దాసరి అనిల్ కుమార్, వెనగాల వెంకటేశ్వర్లు, ఆమంచి సత్యనారాయణ, భోగ గోపి, ఊసకోయల రాజశేఖర్, శ్రీరామ్ రమేష్, ఆడప శ్రీనివాస్, వెనగాల ఇస్తారి, కొరివి రంగయ్య, అడిచర్ల కొమరయ్యతో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.



# మణుగూరులో టి జి ఎస్ సి పి సి ఆర్ మెంబర్ వందన గౌడ్ ఆకస్మిక తనిఖీ

**అంగన్వాడీ, చిల్డ్రన్స్ హోమ్ పరిశీలన పిల్లలకు పలు సూచనలు**

**జిల్లా కలెక్టర్ అంకిత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వందన గౌడ్**



కొత్తగూడెం ఆగస్టు 7 (అన్వేషనేత్రం):తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్ రైట్స్), హైదరాబాద్ విజిట్ లో భాగంగా మెంబర్ కంచర్ల వందన గౌడ్ మణుగూరు ప్రాజెక్ట్ లోని శేషగిరి సగర్ అంగన్వాడీ కేంద్రమును సందర్శించి, అన్ని ప్రోటోకాల్ కార్యక్రమములనందు పాల్గొనడం జరిగింది. ముందుగా ప్రాథమిక పాఠశాల నిర్మాణ, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, బాలలకు అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, బాలల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా చిన్నారులకు అందిస్తున్న పోషకాహార నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకుని, చిన్నారులను ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు. తదుపరి చెల్లింపూర్ (బాలికల),మణుగూరు నందు సందర్శించి, పరిశీలించారు. వారికి గల వసతులను పరిశీలించడం బాలికల చదువులు, వారి కి గల నైపుణ్యాలను, ఇబ్బందుల గురించి వారిని అడిగి తెలుసుకోవడం చిల్డ్రన్స్ హోమ్ లో ఉంటున్న బాలికలను దండించ వద్దని ఆదేశించడమే కాకుండా బాలికల తో స్నేహపూర్వకంగా మేలగాలని వారికి ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సలహాలు సూచనలు చేశారు. బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకుని, బాలికలతో ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిస్సా రాష్ట్రాలకు సరిహద్దు కలిగి ఉన్న కారణంగా ఎక్కువగా వలస కార్మికులు మన జిల్లాకు రావడం బాలల వలసలు ఎక్కువగా జరుగుతుండుటవల్ల ఆ మూడు రాష్ట్రాల సంబంధిత అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం నందు జిల్లా సంక్షేమ అధికారిణి జె.యం. స్వర్ణలత , గౌరవ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సుమిత్ర దేవి,అంబేదర్, మణుగూరు ప్రాజెక్ట్ సిడి పి ఓ. జయలక్ష్మి,మణుగూరు ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సూపర్వైజర్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి హారిక కుమారి సిబ్బంది, డిసి పి యూ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్తు

**విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ...ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**




**మిర్యాలగూడ,అన్వేషనేత్రం :**

మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి,వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యేనని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మా నాయక్,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతే భారతీయ సంస్కృతికి చిరునామా.. నేతన్నలకు అండగా నిలవాలి

**నల్లగొండ, ఆగష్టు 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత రంగం ప్రతీకగా నిలుస్తోందని, చేనేత వస్త్రాలు దేశ కళాత్మక నైపుణ్యానికి నిదర్శనమని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చేనేత వృత్తికి శతాబ్దాల చరిత్ర ఉందని, ఇది ఉపాధితో పాటు నైపుణ్యం, ఓర్పు, క్రమశిక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత రంగాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 17 నుంచి అమలులోకి రానున్న చేయూత పింఛన్ పథకానికి అర్హులైన 50 ఏళ్లు పైబడిన చేనేత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చేనేత సంఘం చైర్మన్ దత్త గణేష్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరగా, మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం చేనేత కళాకారులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం




వ్యాసరచన, వ్యక్తిత్వ వికాస పోటీల విజేతలకు బహుమతులు అందజేసి, జిల్లాకు చెందిన పలువురు చేనేత కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుడు గోవిందయ్యతో పాటు పలువురు అధికారులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి 5 ఏళ్ల చిన్నారి మృతి సెటిల్మెంట్ చేసిన పిఎంపీల బృందం

**చిన్నారి మృతికి 1 లక్ష వెలగట్టిన పీఎంపీలు**

**సెటిల్మెంట్ చేసిన పిఎంపి ఆర్ఎంపీ లపై చర్యలు తీసుకోవాలి**

**డాక్టర్లుగా పిలిపించుకునే వీరిపై చర్యలు తీసుకోవాలి**

**అమాయక కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని లబ్ధి పొందేది ఎవరు ?**

**చిన్నారి మరణం బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?**

సుజాతనగర్ ఆగస్టు 7 (అన్వేషణేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మాలబంజరలో వైద్యం వికటించి ఐదేళ్ల చిన్నారి పనిత సహస్ర మృతి చెందిన సంఘటన పలువురిని కంటతడి బెట్టించింది. అత్యధిక మోతాదు సూది మందులు వేయడంతో చిన్నారి మృతి చెందిన సంగతి అందరికీ తెలిసిందే. పిఎంపీలు ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయవలసి ఉన్నది మరి ఆర్ఎంపీలు పీఎంపీలుగా డాక్టర్ల మని చెప్పుకుంటూ భాజాతగా ఒక హాస్పటల్ ని నిర్మించి వచ్చిరాని వైద్యం చేస్తూ ఇలా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు పోలీస్ కేసులు కాకుండా చిన్నారి సహజ మరణమే అని అమాయక తల్లిదండ్రులతో చెప్పించి చిన్నారి మరణానికి లక్ష రూపాయలు వెలగట్టిన సంఘటన తెలిసి పలువురు ఆగ్రహిస్తున్నారు . అసలు ప్రథమ చికిత్స మాత్రమే చేయవలసి ఉన్న ఆర్ఎంపీలు పీఎంపీలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హాస్పటల్ ఓపెన్ చేసి బెడ్లు సైతం ఏర్పాటు చేసి హెవీడోస్ ఇంజక్షన్లు సెలూన్ బాటిల్ పెడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన లేరు అసలు ఆర్ఎంపి పి.ఎం.పి ఎటువంటి వైద్యాన్ని అందించాలో వారి పరిధిలో ఎంతవరకు ఉంటాయో వారికి




వివరించాల్సిన అవసరం వైద్య అధికారులకు ఉన్నది. ఆర్ఎంపీలు పీఎంపీలు తో మీటింగు ఏర్పాటు చేసి వారు ఎటువంటి ప్రథమ చికిత్సలు చేయాలో తెలియజేయాలి ప్రథమ చికిత్స కాకుండా ఎంబిబిఎస్ లేవల్లో వైద్యం చేస్తే ఎటువంటి కఠిన చర్యలు తీసుకుంటారు జిల్లా అధికారులు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఇలా ప్రాణాలను తీస్తుంటే అధికారులు నిద్రపోతున్నారా వారిపై కేసులు పెట్టించాలి లక్ష రూపాయలతో చేతులు దులుపుకొని మరల అమాయకులని మోసం చేయాలని చూసే ఆర్ఎంపీ పీఎంపీలను అసలు రోడ్డు మీద షాపులు పెట్టుకోవచ్చా వీరి కనుసన్నల్లోనే మెడికల్ షాపులు కూడా ఏర్పాటు అవుతుంటాయి .వీటన్నిటికీ అనుమతులు ఉంటాయా లేదా తూతూ మంత్రంగానే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా కచ్చితంగా చిన్నారి మరణానికి కారకులైన పిఎంపి రమేష్ పై కేసు కాకుండా సెటిల్మెంట్ చేసిన తోటి ఆర్ఎంపీలు పీఎంపీల పై కేసు నమోదు చేసి అతని పి.ఎం.పి ప్రాక్టీస్ ని లైసెన్స్ ఉంటే రద్దుచేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

# ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

**మానవ హక్కుల కోసం పోరాడిన మహానేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 07 ( అన్వేషనేత్రం ):**

మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానేత, ఆరోగ్యశ్రీ పథకానికి స్ఫూర్తిదాత అయిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఎంఆర్‌పీఎస్--ఎంఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ముస్లిం మహిళ తన కుమార్తె గుండె జబ్బుతో బాధపడుతూ వైద్యానికి లక్షల రూపాయలు అవసరమవుతున్నాయని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆశ్రయించిందని తెలిపారు. ఆమె బాధను తెలుసుకున్న మందకృష్ణ మాదిగ ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, పేదలకు ఉచిత వైద్యం అందించాలంటూ నిరంతర పోరాటం చేశారని పేర్కొన్నారు. 2004లో వేలాది గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నపిల్లలతో హైదరాబాద్‌లో చేపట్టిన ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం




అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ విషయాన్ని ఆనాటి ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖరరెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించారని గుర్తుచేశారు.

ఎంఆర్‌పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల రిజర్వేషన్‌ల కోసమే కాకుండా సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కూడా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయించడం, తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్ కోటా పెంపు, మహిళలపై అత్యాచారాల నిరోధానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాల్లో కూడా ఎంఆర్‌పీఎస్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఎక్కడ పేదలకు అన్యాయం జరిగినా ఎంఆర్‌పీఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్--ఎంఎస్పీ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్, మాదిగ లాయర్ల ఫెడరేషన్ ( ఎంఎల్‌ఎఫ్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డప్పు మల్లయ్య మాదిగ, ఎంఎల్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మీసాల శ్రీనివాస్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎం ఈ ఎఫ్ ) రాష్ట్ర నాయకుడు బరిపేట ప్రభాకర్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, చిప్పలపల్లి అరుణ్ కుమార్ మాదిగ, మిద్దె నాగయ్య మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, చెరుకుపల్లి కిరణ్ కుమార్, కొండేటి గోపి మాదిగ, మొండికత్తి గోపీచంద్ మాదిగ, మొండికత్తి మనోజ్ కుమార్ మాదిగ, చెప్పులు కుట్టే సంఘం జిల్లా నాయకుడు బచ్చలకూరి సైదులు మాదిగ, గడ్డం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై గా పెద్దపంగ బాబు బాధ్యతలు స్వీకరణ

**శాలిగౌరారం ఆగస్టు 7 (అన్వేషనేత్రం):**

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల నూతన ఎస్ఐ గా పెద్దపంగ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే తమ ప్రధాన కర్తవ్యమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను



చట్టబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పోలీసులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా పనిచేస్తూ, ప్రజా భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ బాబుకు శాలిగౌరారం మండల పోలీసు అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్బీఐ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలి

కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ







**న్యూఢిల్లీ, ఆగస్టు 7:**

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిన మహనీయుడు, భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) రూపకల్పనకు మార్గదర్శకుడైన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి చిత్రాన్ని భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారీ ఫోటో కరెన్సీ పై ముద్రించాలని, దేశ నిర్మాణంలో చేసిన సేవలు, ముఖ్యంగా సామాజిక, ఆర్థిక, రాజ్యాంగ రంగాల్లో ఆయన అందించిన విశిష్టమైన కృషిని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆలోచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.అనంతరం ఎంపీ మల్లు రవి గారు, ప్రొఫెసర్ కాసిము గారు తదితరులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.తదుపరి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి ఆర్థికవేత్త అని అన్నారు. 1929లో ఆయన చేసిన ఆర్థిక పరిశోధనలు, ప్రతిపాదించిన ఆర్థిక సిద్ధాంతాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమైన మార్గదర్శకత్వాన్ని అందించాయని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు ఏర్పడిన సమయంలో భారతదేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ అవసరాన్ని అంబేద్కర్ గారు తన ఆలోచనలు, పరిశోధనల ద్వారా ముందుగానే గుర్తించారని, ఆయన ఆర్థిక ఆలోచనలు భారతదేశంలో కేంద్ర బ్యాంకింగ్ వ్యవస్థకు బలమైన పునాది ఏర్పడటానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు దేశానికే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలకు ఆర్థిక ఆలోచనల్లో దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త అని డాక్టర్ రామకృష్ణ అన్నారు. అలాంటి మహనీయుడి సేవలకు గుర్తింపుగా భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి చిత్రాన్ని ముద్రించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.అంబేద్కర్ గారి ఆర్థిక ఆలోచనలు, పరిశోధనలు, దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో ఆయన చేసిన కృషిపై మరింత విస్తృతంగా అధ్యయనం చేసి యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ మాదిగ గారు తదితర పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఈ దేశంలో రాజ్యాంగం మాట రాతలు నడుస్తలేవు

విద్యార్థుల జీవితాలు ఆగమాగం అవుతున్నాయి
క్రైస్తవులపై దాడులు కులాలపై కుమ్ములాటలు



బీజేపీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తీరు సర్ ప్రోగ్రామ్స్ చేయబటి ప్రజలు గందరగోళంలో పడ్డారు ఇప్పుడు మతం మారితే కులం మారినట్లుగా ప్రెసిడెంటిల్ ఆర్డర్ తో ఇబ్బందులు క్రైస్తవ లోకాని గందరగోళంలో చేశాయి వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ సెంటర్ లో వరంగల్ జిల్లా క్రైస్తవ ఐక్య కార్యాచరణ సమితి 5 రోజుల నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విదితమే అందుకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ చైర్మెన్ కమిటీ కార్య వర్గంమా సంపూర్ణ మద్దతు ఇచ్చాము 3 ఝఎఎ బ్యాక్ ఈ రోజు అట్టి నిరాహార దీక్షలు చేపట్టిన వారికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ చైర్మెన్ పక్షాన చిలువేరు శ్రీనివాస్ అను నేను నా టీమ్ తో వెళ్ళి నిరాహార దీక్ష కు మద్దతు ప్రకటించటం మరియు నేడు విరమింపజేయటం నిమ్మరసం ఇచ్చి విరమింప జేషాను

ఇట్లు
మీ
చిలువేరు శ్రీనివాస్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ చైర్మెన్
వరంగల్ జిల్లా











**నకిరేకల్ :--**

12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సత్కరించి, శాలువాలు కప్పి సన్మానించారు. దేశ ఆర్థిక వ్యవస్థలోనే కాకుండా, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో చేనేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా, తరతరాలుగా వస్తున్న వారసత్వ సంపద అని అన్నారు. చేనేత కార్మికుల శ్రమ, నైపుణ్యం వల్లే భారతీయ వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని కొనియాడారు.చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వారి జీవనోపాధి మరింత మెరుగుపడేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులకు 12వ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి --





**నకిరేకల్ నియోజకవర్గం :-**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి -- ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారు కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో (పీఐూ) కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య వృద్ధి కార్యక్రమాల అమలుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి గ్రామాలను అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సూచించారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



# వన మహోత్సవంతో ప్రారంభమైన మండల సర్వసభ్య సమావేశం.. సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేదన్న ఎమ్మెల్యే బాలు నాయక్







**నల్లగొండ /కొండమల్లేపల్లి,(అన్వేషనేత్రం ప్రతినిధి )**

ఆగస్టు 7: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, విద్యుత్, రహదారులు--భవనాలు, నీటిపారుదల, వైద్య ఆరోగ్యం, సమగ్ర శిశు అభివృద్ధి సేవలు, ఉపాధి హామీ, పౌర సరఫరాలు, అటవీ, గృహనిర్మాణ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని సర్పంచులు కూడా సమావేశానికి హాజరయ్యారు. శాఖల వారీగా అధికారులు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పనులు, ఎదురవుతున్న సమస్యలపై నివేదికలు సమర్పించారు. గ్రామాల వారీగా మాట్లాడిన సర్పంచులు తాగునీటి ఇబ్బందులు, సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్ అంతరాయాలు, సాగునీటి సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, అంగన్‌వాడీ భవనాల అవసరం, వైద్య సేవలు, రేషన్ పంపిణీ, ఉపాధి హామీ పనులు, పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన బాలు నాయక్, ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి అధికారి గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. తాగునీటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులకు, దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ సమస్యలను తక్షణమే సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖకు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని విద్యాశాఖకు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులు, సామాజిక భవనాలు తదితర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్, రహదారులు--భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, ఉపాధి హామీ పనుల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. త్వరలోనే మండల కేంద్రంలో రూ.15 కోట్ల వ్యయంతో సమీకృత మండల కార్యాలయాల సముదాయం నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలి. నిర్లక్ష్యం, జాప్యానికి తావులేదు. ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి తొలి బాధ్యత" అని బాలు నాయక్ స్పష్టం చేశారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల అభ్యాస్ హైస్కూల్ నందు ఆషాడ మాస గోరింటాకు పండుగ కార్యక్రమం డైరెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో

**నేరేడుచర్ల:- ఆగస్టు 7 అన్వేషనేత్రం**

ఆషాడ మాసం లో శుక్రవారం రోజున మహిళలు ఉదయాన్నే లేచి గోరింటాకు కొమ్మలను తీసుకొని వచ్చి రొట్లో లో వేసే దంచుకుంటూ పండగ వాతావరణాన్ని నెలకొల్పుతారు. అలా పెట్టుకోవడం వల్ల చాలా మంచి జరుగుతుందని వాళ్ల యొక్క నమ్మకం అదేవిధంగా నేరేడుచర్ల అభ్యాస్ హై స్కూల్ నందు పిల్లలు టీచర్లు కలిసి పండగ వాతావరణం స్కూల్లో నెలకొల్పారు . ఈ గోరింటాకు పండగ కార్యక్రమం డైరెక్టర్ లక్ష్మీ గారి చేతుల మీదగా అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీతారామరెడ్డి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని ఆటపాటలతో విజయవంతం చేయడం జరిగింది.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# ఐదేళ్ల ప్రయాణం చిరస్మరణీయం..

టీమిండియా ఫీల్డింగ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న టీ దిలీప్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా తన ప్రయాణం ముగిసిందని, ఈ ఐదేళ్లు తన జీవితంలో మధుర జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నాడు.హైదరాబాద్‌కు చెందిన టీ దిలీప్ 2021లో టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. తన హయాంలో జట్టులో అద్భుతమైన మార్పు తీసుకొచ్చాడు. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్‌లో బెస్ట్ ఫీల్డర్ అవార్డ్‌ను ప్రవేశపెట్టి ఆటగాళ్లలో పోటీతత్వాన్ని పెంచాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత టీమిండియా ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోయాయి.ముఖ్యంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు ఘోర పరాజయాలను చవిచూడటంతో టీ దిలీప్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ పొడిగించలేదు. దాంతో అతని స్థానంలో శుభదీప్ ఘోష్ నూతన ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే దిలీప్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌ను పంచుకున్నాడు. తనకు సహకరించిన కెప్టెన్లు, కోచ్‌లు, ఆటగాళ్లతో పాటు బీసీసీఐ కృతజ్ఞతలు తెలిపాడు.'ఈ ఐదేళ్ల ప్రయాణం గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌లో చేరే ముందే.. నా సర్వస్వం ఇవ్వాలని భావించాను. తొలి రోజు నుంచి అదే లక్ష్యంతో పనిచేశాను. ఫీల్డింగ్ కోచ్‌గా జట్టుతో ప్రయాణం చేయడం పట్ల నేను కృతజ్ఞుడినై ఉంటాను. ఫీల్డింగ్ మెడల్ అనేది మా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ మెడల్ ప్రదానం ద్వారా డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆహ్లాదకర వాతావరణం సృష్టించాం. ఫీల్డింగ్ కోచ్‌గా ఈ జ్ఞాపకాలు నా మదిలో ఎప్పటికి నిలిచిపోతాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, 2026, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, ఆసియా కప్ 2023, 2025 ట్రోఫీలు గెలిచిన భారత జట్టులో నేను భాగమే. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023, వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరిన జట్టులో కూడా ఉన్నాను. ఈ ప్రయాణం నాకెన్నో చిరస్మరణీయమైన జ్ఞపకాలను ఇచ్చింది. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీసీసీఐకి ప్రత్యేక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి కొనసాగించిన రాహుల్ ద్రవిడ్, గౌతమ్ గంభీర్‌కు కృతజ్ఞతలు. ఈ ఇద్దరితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్.. కెప్టెన్లుగా ఉన్న సమయంలో భారత క్రికెట్‌కు నా వంతు సేవ చేయడాన్ని గొప్పగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతీ ఆటగాడు, కోచ్, సహాయక సిబ్బందిలోని ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు. ఇప్పుడిక ఈ అధ్యాయం ముగిసిపోయింది. నా ప్రయాణం మాత్రం కొనసాగుతోంది.'అని టీ దిలీప్ ఏమోషనల్‌గా రాసుకొచ్చాడు.

## అత్యంత ఖరీదైన ప్లేయర్‌గా


# బెన్ స్టోక్స్

న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్ ఓటమి అనంతరం ఇంటర్నేషనల్ క్రికెట్?కు వీడ్కోలు పలికిన ఇంగ్లాండ్ మాజీ టెస్టు కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. జూన్ 2026లో ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తప్పుకున్న 35 ఏళ్ల ఈ లెజెండ్ ప్లేయర్, క్రికెట్‌కు పూర్తిగా దూరం కావడం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లు, ఫ్రాంచైజీ టోర్నమెంట్లలో కొనసాగాలని నిశ్చయించుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించగానే నేరుగా కోచింగ్ లేదా కామెంట్రీ వైపు వెళ్లకుండా, యాక్టివ్ ప్లేయర్‌గానే మైదానంలో అడుగుపెట్టాలని ఆయన నిర్ణయించుకోవడం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ టీ20 లీగ్ బిగ్ బాష్ లీగ్లో ఆడేందుకు బెన్ స్టోక్స్ విపరీతమైన ఆసక్తి చూపిస్తున్నారు. కోడ్ స్పోర్ట్స్ నివేదిక ప్రకారం.. అనేక బీబీఎల్ ఫ్రాంచైజీలు ఈ స్టార్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టులోకి తీసుకునేందుకు తీవ్రంగా పోటీపడుతున్నాయి. ఇందులో 2026/27 సీజన్ కోసం బెన్ స్టోక్స్‌ను సైన్ చేసే రేసులో సిడ్నీ సిక్సర్స్ అందరికంటే ముందుంది. ఇంగ్లాండ్ మాజీ వైట్-బాల్ కోచ్ మాథ్యూ మోట్ ప్రస్తుతం సిడ్నీ సిక్సర్స్ జట్టుతో ఉండటం వారికొక పెద్ద అడ్వాంటేజ్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లోనే ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2022 టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆనాడు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో స్టోక్స్ నాటౌట్‌గా 52 రన్స్ చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. బెన్ స్టోక్స్‌కు బిగ్ బాష్ లీగ్ కొత్తేమీ కాదు. ఆయన గతంలో 2014/15 సీజన్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ తరపున ఆడి తన సత్తా చాటారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సిడ్నీ సిక్సర్స్‌తో పాటు హోబార్ట్ హరికేన్స్ కూడా స్టోక్స్‌ను దక్కించుకోవాలని ఆరాటపడుతోంది. క్రికెట్ టాస్మానియా మేనేజ్‌మెంట్ ఇప్పటికే ఈ ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్‌ను తమ జట్టు వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం స్టోక్స్ తన హోమ్ కౌంటీ అయిన దర్హామ్ జట్టు తరపున కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో రాణిస్తున్నారు. ఈ భారీ డీల్ విలువ దాదాపు 600,000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఉండవచ్చని సమాచారం. రాబోయే బీబీఎల్ సీజన్లలో కనీసం కొన్ని మ్యాచ్‌లకైనా స్టోక్స్ ఆడేలా ఒప్పందం కుదుర్చుకోవాలని క్రికెట్ ఆస్ట్రేలియా భావిస్తోంది. ఈ డీల్ గనుక పూర్తయితే, బిగ్ బాష్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ ధర పొందిన విదేశీ క్రికెటర్‌గా బెన్ స్టోక్స్ ఆల్-టైమ్ రికార్డు సృష్టిస్తారు.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక







# కరుప్ప విడుదల సమయంలో ఆర్థిక ఇబ్బందులు

ఇటీవల 'కరుప్పు'తో విజయాన్ని అందుకున్నారు అగ్ర కథానాయకుడు సూర్య. అయితే ఈ సినిమా సమయంలో ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అందించిన మద్దతును తాజాగా గుర్తు చేసుకున్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఈ అంశంపై మాట్లాడారు. కరుప్పు సినిమా విడుదలకు ముందు చివరి నిమిషంలో ఆర్థిక పరమైన, పంపిణీ సమస్యలు ఎదురయ్యాయి. ఆ సమయంలో సినిమాను థియేటర్లలో ప్రదర్శించడం కోసం అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. అది మా కుటుంబానికి పెద్ద రిస్క్. కానీ, జ్యోతిక నాపై ఉంచిన నమ్మకమే నేను ధైర్యంగా ముందడుగు వేసేలా చేసింది. ఆ రిస్క్ విషయంలో ఆమె నాకు కొండంత అండగా నిలిచిందని సూర్య పేర్కొన్నారు. దీనిపై ఇదే ఇంటర్వ్యూలో జ్యోతిక స్పందిస్తూ.. ఆ సినిమా విషయంలో పూర్తి ఘనత సూర్యకే చెందుతుందన్నారు. నేను ఈ ప్రశంసను స్వీకరించను. మేము ఏ నిర్ణయమైనా కలిసే తీసుకుంటాం. పిల్లల పెంపకం విషయంలోనూ మేమిద్దరం ఎప్పుడూ ఒకే అభిప్రాయంతో ఉంటాం. ముందు మేం చర్చించుకుని తర్వాత పిల్లలకు వివరిస్తాం అని తెలిపారు.



# శూర్పణఖ పాత్ర సంక్లిష్టమైనది: రకుల్

మునుపెన్నడూ చేయని శూర్పణఖ అనే కొత్త పాత్రతో 'రామాయణ' సినిమాలో అలరించడానికి రకుల్ ప్రీత్ సింగ్ సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఓ అభిమాని 'మీరీ పాత్రను అంగీకరించడానికి కారణమేంటని అడగ్గా.. దీనికి సామాజిక మాధ్యమాల వేదికగా బదులిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది రకుల్. శూర్పణఖ పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఆమెలోని సంక్లిష్టత. చరిత్ర తరచుగా ఆమెను కేవలం ఒకే ఒక్క ఘట్టం ద్వారా మాత్రమే గుర్తుంచుకుంటుంది. కానీ ఆమె కథ వెనుక అంతకు మించి ఎన్నో విషయాలు దాగి ఉన్నాయి. ఒక నటిగా ప్రేక్షకుల్లో ఇప్పటికే ఉన్న పాత ఆలోచలను, అభిప్రాయాలను మార్చేలా ఉండే వైవిధ్యమైన పాత్రలు చేయడం నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది. అందుకే ఈ ఛాలెంజింగ్ పాత్రకు ఒకే చెప్పా.



# రామాయణపై అనుమానాలు ఉన్నాయి

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న 'రామాయణ' చిత్రం విడుదలకు ముందే వివాదంలో చిక్కుకుంది. దిల్లీలోని శ్రీ రామ్‌లీలా మహాసంఘ్ అధ్యక్షుడు అర్జున్ కుమార్ ఈ సినిమాపై ఆందోళనను వ్యక్తం చేస్తూ.. చిత్ర బృందానికి లేఖ రాశారు. సినిమా విడుదలయ్యే ముందే తమకు చూపించాలని.. లేదంటే నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ చిత్రం హిందూ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదనే ఉద్దేశంతో లేఖ రాస్తున్నట్లు అర్జున్ కుమార్ వివరించారు. టీజర్, ట్రైలర్ చూసిన తర్వాత తమకు కొన్ని విషయాల్లో అసంతృప్తి కలిగిందని ఆయన తెలిపారు. 'మేము ఈ సినిమాను స్వాగతిస్తున్నాం. లక్షలాది మంది ప్రజలు దీనిని చూడాలని కోరుకుంటున్నాం. రామ్‌లీలా కమిటీ సభ్యుల కోసం ఉచిత ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తాం. అయితే, ట్రైలర్ మాకు కొంత బాధ కలిగించింది. అందులో కొన్ని భావోద్వేగాలు సరిగ్గా లేవని మాకు అనిపించింది. అలాగే, నటీనటుల కాస్ట్యూమ్స్ కూడా కొన్ని సన్నివేశాల్లో ఆమోదయోగ్యంగా లేవు. అందుకే ఈ సినిమా విడుదలకు ముందు మాకు కచ్చితంగా చూపించాలని డిమాండ్ చేశారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434